క్లుప్తంగా

కలాం ఆశయాలను కొనసాగించాలి



చెన్నారావుపేట : మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగించాలని కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాష్యమియా, పరికి మధుకర్ కోరారు. మండలంలోని ఉప్పరపల్లిలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్లె దవాఖానాలో కలాం వర్ధంతి నిర్వహించారు. కలామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాష్యమియా, మధుకర్ మాట్లాడారు. కలాం నిత్యం యువతలో ఉత్తేజాన్ని నింపారని కొనియాడారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు వెంకటరెడ్డి, శివాజీ, రమ, ఏఎన్ఎం, ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగుల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, సమ్మెట భిక్షపతి, ఉడుగుల దీక్షిత్, ఆశవర్కర్లు రాజమణి, ఎన్.లత, ఎం.లత, షహీన్, అయేషా, రూపవతి, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో నివాళి

దుగ్గొండి : మండల కేంద్రంలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలాం చిత్రపటానికి సంఘం మండల యువజన నాయకులు కొలుగూరి సుమంత్, జన్ను నితిన్, మగ్గం మురళి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కలాం సేవలను కొనియాడారు.

ఆగస్టు 5 వరకే రైతుబీమా దరఖాస్తు గడువు



గీసుకొండ : గతేడాది ఆగస్టు తర్వాత కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకం పొందిన అర్హులు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఆగస్టు 5 వరకు మాత్రమే గడువు ఉందని ఏఓ హరిప్రసాద్‌బాబు తెలిపారు. మండలంలోని మొగిచర్ల రైతువేదికలో ఏఈఓలతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది జూన్ 28 నాటికి పట్టాదారు పాసుపుస్తకం పొందిన 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్కులైన రైతులు అర్హులని చెప్పారు. దరఖాస్తు ఫారంతోపాటు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, నామినీ ఆధార్‌కార్డుల జిరాక్సులను సంబంధిత క్లస్టర్లలో ఏఈఓలకు అందించాలని తెలిపారు. బీమా పాలసీలో తప్పులు సవరించుకునేందుకు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలు, దరఖాస్తు ఫారం కోసం ఏఈఓలను సంప్రదించాలని చెప్పారు.

సన్మానం

పర్వతగిరి : తెలంగాణ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్.ప్రీతం, రాష్ట్ర వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, షెడ్యూల్ తెగల సహకార అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్‌లను తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లో శనివారం సన్మానించారు. తొలుత ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బుడిద రామ్మూర్తి, నిడుగొండ రామచంద్రు పాల్గొన్నారు.

ఎంపీడీఓ, ఎంపీఓలకు..



నర్సంపేట రూరల్ : ఎంపీడీఓ శ్రీనివాసరావును, బదిలీపై వచ్చిన ఎంపీఓ రామ్మోహన్‌ను కారోబార్‌ల సంఘం ఆధ్వర్యంలో శనివారం శాలువా కప్పి పూలబొకె అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు పొన్నం ఆనంద్, కార్యదర్శి శనిగరం రాజేశ్వర్, గౌరవ సలహదార్లు వల్లాల అంకూస్, ఉల్లెరావు రాజయ్య, జన్ను శ్రీనివాస్, యాకూబ్ పాషా, కడగండ్ల నర్సయ్య పాల్గొన్నారు.

బదిలీ అయిన ఉద్యోగులకు వీడ్కోలు



సంగెం : మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వర్తించిన జూనియర్ అసిస్టెంట్ శత్రుఘ్నుడు, టైపిస్ట్ సంధ్య, గవిచర్ల, పోచమ్మతండా పంచాయతీ కార్యదర్శులు కిరణ్, రమేశ్, అటెండర్లు బుచ్చయ్య, అనిల్ బదిలీ కాగా వారికి శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ, ప్రత్యేక అధికారి వేదవతి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ కొమురయ్య, సీనియర్ అసిస్టెంట్ ఓంప్రకాశ్, ఏపీఓ గణేశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శుభ్రతతో సీజనల్ వ్యాధులనుంచి రక్షణ

ఖానాపురం : వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటిస్తే సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందవచ్చని డాక్టర్ జ్యోతి తెలిపారు. మండలంలోని ఐనపల్లి ఎంజేపీ స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన శిబిరం 60 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. జ్వర పీడితులకు మలేరియా ఆర్‌డీటీ కిట్లతో పరీక్ష చేశారు. అనంతరం డాక్టర్ జ్యోతి సూచనలు చేశారు. కలుషిత నీరు తాగితే వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందన్నారు. కాచి చల్లార్చిన నీటి తాగాలని, వేడిగా ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, శిరీష, సిబ్బంది పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని వెంకటేశ్వరపల్లిలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో



ఖానాపురం : వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ జ్యోతి

పల్లె దవాఖాన వైద్యురాలు హారిక పలువురికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బత్తుల నర్సయ్య, సూపర్‌వైజర్ భీమానాయక్, ఏఎన్ఎం రజిత, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఆశాకార్యకర్తలు పారిజాతం, సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : వెంకటేశ్వరపల్లిలో..

దుగ్గొండి : మండలంలోని చలపర్తి గ్రామంలో దుగ్గొండి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించగా 68 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యాధి నిర్ధారణ కోసం ఐదుగురికి రక్త పరీక్ష చేశారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యుడు పృథ్వీరాజు, హెల్త్ అసిస్టెంట్ చాణక్య, ఏఎన్ఎం బుజ్జమ్మ, తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్లలో వేడుకగా బోనాలు



నర్సంపేట : బోనాల వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్సంపేట : పట్టణంలోని అక్షర ద స్కూల్, ద్వారకపేట రోడ్డులోని బిట్స్ స్కూల్‌లో శనివారం వేడుకగా బోనాల సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి అలరించారు. అమ్మవారి వేషధారణ, పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ వనజ, సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డి, సీఏఓ సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీ టెక్నో స్కూల్‌లో..

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ నిర్వహించారు. విద్యా



నర్సంపేట రూరల్ : బాలాజీ టెక్నో స్కూల్‌లో..

ర్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పోతురాజు వేషధారణలో అలరించాయి. ముఖ్యఅతిథిగా బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి హాజరై వేడుకను ప్రారంభించి మాట్లాడారు. బోనాలు తెలంగాణ అస్తిత్వాన్ని తెలియజేసే పండుగగా అభివర్ణించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

● మార్కెట్ కమిటీ చైర్మన్ హరీశ్‌రెడ్డి

నెక్కొండ : మారుమూల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి తెలిపారు. మండలంలోని సాయిరెడ్డిపల్లిలో రూ.12 లక్షల సీడీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. తొలుత అప్పల్‌రావుపేట మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న ఇటీవల కొనుగోలు చేసిన అజాక్స్ మిషన్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కి అశోక్ ప్రారంభించారు. కార్యక్ర



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న హరీశ్‌రెడ్డి

మంలో ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ బండారుపల్లి విజన కుమారి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బిచ్చానాయక్, నాయకులు బండారుపల్లి శ్రీనివాసరావు, సంజీవరెడ్డి, వెంకన్న, యాకయ్య, దిలీప్, పాలిశెట్టి భానుప్రకాశ్, బాబు, రవి, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన



నెక్కొండ : బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. గత 11 ఏళ్లుగా సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. హెల్త్ కార్డులు జారీ చేయాలని, 010 పద్దు ద్వారా వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, ఉపాధ్యాయులు శ్రీధర్, అమీనా, పద్మవతి, రాజు, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

నర్సంపేట : గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో కమ్మరి రాజు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో వెంకటయ్య మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికులు అనేక ఏళ్లుగా పని చేస్తున్నా కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్, తదితర సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. వేతన బకాయిలు చెల్లించాలని, జీఓ నంబర్ 51ను సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కుమ్మరి రాజు, ఉపాధ్యక్షులుగా వేల్పుల రవి, దొడు పద్మ, ప్రధాన క్యాదర్శిగా బోళ్ల పరశురాములు, సహాయ కార్యదర్శి చిలువేరు రాధ, ప్రచార కార్యదర్శి పాముూరు రవి, కోశాధికారి కుమ్మరికుంట్ల సదానందం, కమిటీ సభ్యులు మేకల రాజు, భానోతు శంకర్, చిన్నపెల్లి లత, గజ్జి రామారావు, అమ్మదాల రాంబాబు, రఘు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు సౌరభ్ రాజు, దార్ల రాము, కె.పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

'దళిత సంఘాల ఆరోపణలు సరికాదు'



నర్సంపేట : బడుగు, బలహీన వర్గాలపై దళిత సంఘాల ఆరోపణలు సరికాదని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ద్యాగల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని మెపా డివిజన్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. పెండ్యాల యాదగిరి, మండల శ్రీనివాస్ తదితరులకు సంబంధించిన భూమికి ఆధారాలు ఉన్నప్పటికీ కొందరు నాయకులు ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. బీసీ ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై కుట్ర చేస్తున్నారని తెలిపారు. మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ మాట్లాడుతూ అట్రాసిటీ చట్టాన్ని అడ్డుపెట్టుకుని బెదిరింపులకు పాల్పడడం తగదన్నారు. సమావేశంలో నాయకులు నిమ్మబోయిన అశోక్, మండల శ్రీనివాస్, శీలం చంద్రమోహన్, శీలం రవి, మల్లేషం, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం



వర్ధన్నపేట : మాట్లాడుతున్న సతీశ్

వర్ధన్నపేట : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ సీట్లు గెలవడమే లక్ష్యంగా బీజేపీని బలోపేతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీశ్ సూచించారు. మండలంలోని ఇల్లందలో మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి సతీశ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంతో పోల్చుకుంటే పార్టీ గ్రామ స్థాయి నుంచి బలపడుతోందని చెప్పారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల్లో గెలిచేలా శ్రేణులు పని చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు జడ సతీశ్, పంజా వెంకటేశ్వర్లు, కుందూరు మహేందర్‌రెడ్డి, పోశాల సురేశ్, చీపురు వెంకటస్వామి, జోలి సతీశ్, సుభాశ్, ఎల్లాగౌడ్, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : మాట్లాడుతున్న వెంకటరమణ

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

రాయపర్తి : బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వన్నాల వెంకటరమణ కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వడ్లకొండ రవి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వెంకటరమణ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్‌రెడ్డి, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కన్నెకంటి కృష్ణారెడ్డి, మురళీ మనోహర్, రాంబాబు, బూర్గు నవీన్, నూనె అనిల్, ప్రశాంత్, పెండ్యాల గణేశ్, భద్రునాయక్, గారె అశోక్, నిమ్మల అనిల్, నిమ్మల రాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు వేతన బకాయిలు చెల్లించండి

నర్సంపేట : స్థానిక మునిసిపాలిటీలోని శానిటేషన్, ఇతర విభాగాల్లో పని చేస్తున్న కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మునిసిపాలిటీలో 180 మంది కార్మికులు పని చేస్తున్నారని చెప్పారు. అందరూ దళిత, బలహీన వర్గాలకు చెందిన వారేనని తెలిపారు. వారికి రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఎస్‌టీఓకు చెక్కులు రాశామని, ప్రభుత్వమే డబ్బులు చెల్లించాలని అధికారులు అంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ట్రెజరీ ద్వారా కార్మికులకు వేతనాలు అందేలా చర్యలు చేపట్టడంతోపాటు కార్మికులకు సబ్బులు,



సమావేశంలో మాట్లాడుతున్న యువరాజు

నూనె, గ్లౌజులు, సేఫ్టీ పరికరాలు, రెయిన్ కోట్లు అందించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు గడ్డం సమ్మయ్య, అధ్యక్షుడు బొచ్చు భాస్కర్, ఉపాధ్యక్షుడు అలువాల రాజు, దడువాయి యూనియన్ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల రవి, బీఆర్‌టీయూ డివిజన్ నాయకులు తడిగొప్పుల రణదీష్, రమేశ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ

నర్సంపేట రూరల్ : మద్యం మత్తులో జరిగిన గొడవలో ఒకరికి గాయాలైన ఘటన నర్సంపేట మండలంలోని మహేశ్వరం శివారులోని ఓ బెల్టుషాపులో శనివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సంపేటకు చెందిన దస్తావేజు లేఖరి రఘుపతి అతడి స్నేహితుడితో కలిసి బెల్టుషాపు వద్ద చపాతి తింటుండగా ఆ బెల్టుషాపులో అప్పటికే మద్యం సేవించిన ముగ్గురు యువకులతో గొడవ జరిగింది. దీంతో రఘుపతి తలకు గాయమైంది. రఘుపతి స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని చికిత్స చేయించుకున్నాడు. రఘుపతి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

'గుడుంబా, గంజాయి'పై కఠిన చర్యలు

సంగెం : గుడుంబా, గంజాయి, ఇతర ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాల తయారీతోపాటు విక్రయాలపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ గనిపాక రాజ్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గుడుంబా, ఇతర మత్తు పదార్థాల తయారీదారులు, విక్రతలతో ఎక్సైజ్, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు శనివారం నిర్వహించిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. గుడుంబా, గంజాయి, ఇతరత్రా మత్తు పదార్థాల తయారీ, విక్రయాలకు పాల్పడితే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రద్దు చేయబడతాయని చెప్పారు. ఇప్పటివరకు మత్తు పదార్థాల తయారీ, విక్రయాలకు పాల్పడినా ఇక నుంచి మానుకుంటే ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. ఇప్పటివరకు సదరు నేరాలకు



మాట్లాడుతున్న తహసీల్దార్ రాజ్‌కుమార్

పాల్పడిన వారితో ఒప్పంద పత్రాలు రాయించుకుని హెచ్చరించి వదిలేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, ఎక్సైజ్ సీఐ స్వరూప, ఎక్సైజ్ ఎస్సైలు సరిత, గంగాధర్, సంగెం పోలీస్‌స్టేషన్ ఎస్సై నరేశ్, విద్యుత్ శాఖ ఏఈ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు భరించలేకే రాజీనామా



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణారెడ్డి

చెన్నారావుపేట : మిషన్ భగీరథ కాంట్రాక్టు పనుల బిల్లులు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులు ఇబ్బంది పెట్టడంతో భరించలేకే తాను పార్టీకి, పదవికి రాజీనామా చేసినట్టు మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని శంకరం తండ శివారు వాయిల్ తండాలో 2018లో రూ.8 లక్షలతో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఓం శ్రీసాయి కాంట్రాక్టర్ పేరుతో పూర్తి చేయగా సదరు కాంట్రాక్టర్ రైతుబంధు మండల కన్వీనర్ బుర్రి తిరుపతి అకౌంట్‌లో 2023లో పనులకు సంబంధించిన బిల్లులు జమ చేయగా రూ.8 లక్షలలో రూ.5 లక్షలు తనకు ఇచ్చారని చెప్పారు. మిగతా రూ.3 లక్షలు ఇవ్వలేదన్నారు. సమస్యను మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినా, పంచాయితీలు నిర్వహించినా ఫలితం లేదన్నారు. సమావేశంలో బొంత సారయ్య పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దీక్షలు

వర్ధన్నపేట : సామాజిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్‌లో సామాజిక చైతన్య దీక్షలు నిర్వహించనున్నట్లు మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బొల్లం రాంకుమార్ తెలిపారు. స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాలులో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక సామాజిక సమస్యలు దేశాన్ని, రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఆగస్టు 7 నుంచి 9 వరకు జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో 'హలో మాల.. ఛలో ఢిల్లీ' కార్యక్రమం నిర్వహించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. జిల్లా నుంచి మాల కులస్తులందరూ దీక్షలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో నాయకులు గొర్రె రమేశ్, ఉదయ్‌కుమార్, సాధు కుమారస్వామి, పనికల శ్రీనివాస్, శ్రీనివాస్, పోచంపెల్లి కుమార్, సాయిబాబు, నాగయ్య, శ్రావణ్‌కుమార్, సురేశ్, కొమ్మాలు, స్వామి, విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

అప్‌గ్రేడేషన్ ఘనత..

రాయపర్తి : పండిట్లకు, పీడీలకు అప్‌గ్రేడేషన్ చేయించిన ఘనత పీఆర్‌టీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డికే దక్కుతుందని జిల్లా అధ్యక్షురాలు సంగీత తెలిపారు. మండలంలో యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా సంగీత మాట్లాడారు. 15 రోజుల్లో అన్ని పాఠశాలలకు స్కావెంజర్లను నియమించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రమేశ్, జిల్లా కోశాధికారి సర్వేశ్వర్, మండల అధ్యక్షుడు నవీన్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సునీల్ పాల్గొన్నారు.

నిబంధన తొలగించాలి

వర్ధన్నపేట : ఇద్దరి కంటే అధిక సంతానం కలిగిన వారికి పంచాయతీ రాజ్ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేకుండా గతంలో జారీ చేసిన నిబంధనను తొలగించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి కోరారు. మండల కేంద్రంలో శనివారం ఆయన మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో, మునిసిపల్ ఎన్నికల్లో ఎక్కువ మంది సంతానం ఉన్న అభ్యర్థులకు పోటీ చేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. తెలంగాణాలోనూ మునిసిపల్ ఎన్నికల్లో సదరు నిబంధనను తొలగించారని గుర్తు చేశారు. వెంటనే పంచాయతీ రాజ్ ఎన్నికల్లో సదరు నిబంధనను తొలగించాలని కోరారు.

నల్లబెల్లం, పటిక స్వాధీనం

నెక్కొండ : మండలంలోని గొట్లకొండ పంచాయతీ పరిధిలోని దూద్యాతండాలో మాలి బాలాజీ నిల్వ చేసిన 8 క్వింటాళ్ల నల్లబెల్లం, 10 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు. బాలాజీ అదే తండాకు చెందిన జాటోతు భిక్షపతి నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో తేలిందని. ఇద్దరిపై కేసు నమోదు చేశామని చెప్పారు.

3 లీటర్ల గుడుంబా..

సంగెం : మండలంలోని చింతలపల్లిలో కుక్కల రజిత నుంచి 3 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ చెప్పారు.

అంబర్, గుట్కా ప్యాకెట్ల పట్టివేత

సంగెం : మండలంలోని ఎల్గూర్ రంగంపేటలో నిషేధిత అంబర్, గుట్కా ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై నరేశ్ వివరాలు వెల్లడించారు. ద్విచక్ర వాహనంపై రూ.7 వేల 600 విలువైన అంబర్ ప్యాకెట్లను ఓ బాలుడు తీసుకెళ్లుండగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లారీ బోల్తా

నల్లబెల్లి : నర్సంపేట నుంచి మల్లంపల్లి దిశగా సిమెంట్ లోడుతో వెళ్తున్న ఓ లారీ మండలంలోని శనిగరం శివారులో 365వ నంబర్ జాతీయ రహదారిపై శనివారం బోల్తాపడింది. ఆ సమయంలో రోడ్డుపై వాహనాలు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు గాయాలు కావడంతో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

కాశిబుగ్గ : వరంగల్ జిల్లాలోని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన వడ్లూరి సత్యం (43) వరంగల్ రైల్వేస్టేషన్ లూప్‌లైన్‌లో రైలు కింద పడి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జీఆర్పీ సీఐ నరేశ్ వివరాలు వెల్లడించారు. భార్య రాణి శుక్రవారం సాయంత్రం డ్యూటీకి వెళ్లగా సత్యం శని వారం ఇంటి నుంచి వెళ్లి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించి బాధిత కుటుంబానికి అప్పగించినట్లు సీఐ వివరించారు.

సంక్షిప్త సమాచారం

చికిత్స పొందుతున్న డ్రైవర్ మృతి

గీసుకొండ : మండలంలోని మచ్చాపూర్‌కు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కంబాల శ్రీనివాస్ (46) వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడి కుటుంబీకుల కథనం ప్రకారం.. శ్రీనివాస్ ఈనెల 22న గడ్డి మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా చికిత్స నిమిత్తం పరకాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. కాగా శ్రీనివాస్ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుడి భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాబూలాల్ తెలిపారు. బీజేపీ శక్తి ఇన్‌చార్జ్‌గా శ్రీనివాస్ పని చేస్తున్న క్రమంలో బాధిత కుటుంబాన్ని ఆ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గీసుకొండ : మండల కేంద్రంలోని వాటర్ ట్యాంకు సమీపంలో పేకాట ఆడుతున్న రాజిరెడ్డి, గిరి, రాజు, కోటిలను పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారి నుంచి రూ.12 వేల 810 నగదుతోపాటు పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు సీఐ బాబూలాల్ తెలిపారు.

కుక్కల పట్టివేత

పర్వతగిరి : మండలంలోని పర్వతగిరికి చెందిన బాసాని విహాన్‌ను ఇటీవల కుక్కలు కరవగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. గ్రామంలో కుక్కల బెడద పెరగడంతో ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘు శనివారం కుక్కలను పట్టించారు.

నివాళి

సంగెం : మండలంలోని మొండ్రాయిలో కొనకటి రామక్క, వడ్డె మొగిలి మృతి చెందగా వారి మృతదేహాలపై పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తిమ్మాపూర్‌లో వడ్డెపల్లి మనోజ్ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గబ్బెట లక్ష్మి, గంటా వెంకన్న ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి శనివారం రూ.5 వేల చొప్పున సాయం అందజేశారు. తొలుత బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం ఇటీవల పాముకాటుకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పడాల రాజును పరామర్శించి ఆర్థికసాయం అందించారు.

రైస్ మిల్లు గోడ కూల్చివేత

గీసుకొండ : మండలంలోని విశ్వనాథపురం శివారులోని శ్రీ శివశంకర్ బిన్నీ రైస్ మిల్లు ప్రహరీని పొన్నం అజయ్ అనే వ్యక్తితోపాటు అతడి అనుచరులు ప్రొక్లెయినర్‌తో శనివారం కూల్చివేశారు. మిల్లు ప్రహరీతోపాటు బయట ఉన్న భూమి వారిదేనంటూ అజయ్‌తోపాటు అతడి అనుచరులు దౌర్జన్యకు పాల్పడ్డట్టు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర బడ్జెట్‌ను సవరించాలి

నర్సంపేట : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా రాష్ట్ర బడ్జెట్‌ను సవరించాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర జనాభాలో 54-60 శాతంగా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో కేవలం రూ.9 వేల 200 కోట్లు కేటాయించడం బీసీ సమాజంపై కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతోందని చెప్పారు.

చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

చెన్నారావుపేట : ఈనెల 30న తలపెట్టిన చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ కోరారు. మండలంలోని పాపయ్యపేటలో మండల అధ్యక్షుడు కంచ దూడయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 40 ఏళ్లుగా పని చేస్తున్నా ఉద్యోగ భద్రత కరువైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 7 నెలలు గడచినా హామీలు అమలు చేయడం లేదన్నారు.